Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 298
పేజీలు : 4
ఆదివారం 31.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## భారత పర్యటనలో ట్రంప్ కూతురు

### -తాజ్‌మహల్‌ను సందర్శించిన టిఫనీ

**టి మీడియా, మే 30, ఢిల్లీ బ్యూరో :** భారత పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫనీ, శనివారం చారిత్రాత్మక తాజ్? మహల్?ను సందర్శించారు. భర్త మైఖేల్ బౌలోస్‌తో కలిసి, సుమారు గంటసేపు ఆ కట్టడాన్ని సందర్శించారని అధికారులు తెలిపారు. ఆ సమయంలో ఆ కట్టడాన్ని ఆసక్తికరంగా వీక్షిస్తూ ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల్లో ఫొటోలు దిగారు. అంతేకాకుండా, తాజ్?మహల్? కట్టడం, దాని చరిత్ర, వాస్తుశిల్పంపై ఎంతో ఆసక్తి చూపారని, నిర్మాణం గురించి అనేక ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారని టూరిస్ట్ గైడ్ రమేశ్ దివాన్ తెలిపారు.



## గవర్నర్‌తో డీకే శివకుమార్ భేటీ

### - జూన్ 3న కర్ణాటక సీఎంగా ప్రమాణ స్వీకారం?



**టి మీడియా, మే 30, బెంగుళూరు :** కర్ణాటక తదుపరి సీఎంగా డీకే శివకుమార్ పేరు దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. జూన్? 3న ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు సాయంత్రం 4 గంటలకు జరగనున్న కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో కొత్త సీఎం ఎంపికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా, లోక్‌భవన్‌లో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌తో శివకుమార్? శనివారం ఉదయం భేటీ అయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపైనే వీరిద్దరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. ఆదివారం, సోమవారం, బుధవారంలలో ఏదో ఒక రోజు ప్రమాణ స్వీకారం నిర్వహించే అంశంపై చర్చించినట్లు సమాచారం. ప్రమాణ స్వీకార వేదిక లోక్ భవన్‌లో ఉండాలా లేక కర్ణాటక అసెంబ్లీ విధానసౌధలో ఘనంగా నిర్వహించాలా అనే అంశాన్ని పరిశీలించినట్లు తెలుస్తోంది. గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఆదివారం ధర్మస్థలలో జరిగే ఉపరాష్ట్రపతి పర్యటనకు హాజరుకావాల్సి ఉంది. ఇందుకోసం ఆయన ఈ రోజే బెంగళూరు వెళ్తున్నారు. గవర్నర్ అందుబాటులో ఉండరనే ఉద్దేశంతోనే, సీఎల్పీ సమావేశానికి ముందే డీకే ఆయనతో భేటీ అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

### మాజీ ఎమ్మెల్యే

## బాల్క సుమన్ అరెస్ట్



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:** ఇటీవల జరిగిన ఓ సమావేశంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, 3 రోజుల క్రితం సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఈరోజు ఉదయం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం పోలీసులు బాల్క సుమన్ ను హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో ప్రవేశ పెట్టనున్నారు.ఇటీవల సింగరేణి జీఎం కార్యాలయాన్ని తగలబెట్టాలంటూ బాల్క సుమన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు., ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకర్తలు మిలిటెంట్ తరహాలో ఉధృత పోరాటాలు చేయాలని ఆయన పిలుపుని చ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు ఉన్నాయంటూ నమోదైన కేసుల ఆధారంగానే పోలీసులు ఈ రోజు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్ అరెస్ట్ వార్తతో నాంపల్లి కోర్టు పరిసరాల్లో పోలీసుల బందోబస్తును భారీగా పెంచారు.మరోవైపు తన అరెస్ట్ వార్తలను మాత్రం బాల్క సుమన్ ఖండించారు. తాను తెలంగాణ భవన్‌లోనే ఉన్నానని, అరెస్టు చేస్తే చట్టపరంగా ఎదుర్కొంటానని తెలిపారు.

## భారీ ఉగ్రకుట్ర భగ్నం

### - 9 మంది అరెస్ట్




**టి మీడియా, మే 30, ఢిల్లీ బ్యూరో :** దేశ రాజధాని ఢిల్లీలో భారీ ఉగ్రకుట్నను పోలీసులు భగ్నం చేశారు. పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో సంబంధాలు న్నాయన్న ఆరోపణలతో 9 మందిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. నిఘా సంస్థల సమాచారం ఆధారంగా పోలీసులు జరిపిన ప్రత్యేక ఆపరేషన్‌లో వీళ్లను పట్టుకున్నారు. వీరంతా దేశవ్యాప్తంగా పలు చోట్ల పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. అండర్‌వరల్డ్ మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంతోనూ వీరికి సంబంధాలు ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టయిన వారిలో ఢిల్లీ, ముంబయి, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారితో పాటు కొందరు విదేశీయులు కూడా ఉన్నట్లు చెప్పారు. ఐఎస్ఐ ఏజెంట్లతో పాటు దావూద్ ఇబ్రహీంకు చెందిన ప్రధాన హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరు పనిచేస్తున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఉన్నది ఎవరు? ఆయుధాలు ఎక్కడి నుంచి వచ్చాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, ఈ అరెస్టుల దృష్ట్యా ఢిల్లీలో హైఅలర్ట్ ప్రకటించారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం..

- 36 మంది ప్రయాణికులు సేఫ్



**టి మీడియా, మే 30,చిట్యాల :**నల్గొండ జిల్లాలో ఓ ప్రైవేటు బస్సు దగ్ధమైంది. చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ శివారులో హైదరాబాద్-విజయవాడ ప్రధాన రహదారిపై ఓ ప్రైవేటు టావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును పక్కకు ఆపి, ప్రయాణికులను అప్రమత్తం చేశారు.దీంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే లగేజీ మొత్తం కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు

### తెలంగాణ మంత్రుల్లో

## టెన్షన్, టెన్షన్?

- మంత్రిమండలి పునర్ వ్యవస్థీకరణప్రచారం



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:** రాష్ట్ర మంత్రిమండలి పునర్? వ్యవస్థీకరణ జరుగుతుందన్న ప్రచారం ఊపందుకుంది. దీంతో కొందరు మంత్రుల్లో ఆందోళన మొదలైంది. కర్ణాటక రాజకీయ కార్యక్రమాలు పూర్తవగానే, తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి ప్రక్షాళనపై అధిష్ఠానం దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మంత్రుల శాఖలు ఎవరివి పోతాయో? ఎవరివి ఉంటాయో? తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జూన్ నెల 7వ తేదీకి రెండున్నర సంవత్సరాలు పూర్తి కానుంది. ఇప్పటి వరకు పూర్తి స్థాయి మంత్రిమండలి ఏర్పాటు కాలేదు. మరో రెండు మంత్రి పదవులు భర్తీ కావాల్సి ఉండగా, పూర్తి స్థాయిలో మంత్రిమండలి ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండు మంత్రి పదవుల భర్తీ విషయంలో ఒకటి బీసీ సామాజిక వర్గానికి, మరొకటి రెడ్డి సామాజిక వర్గానికి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఢిల్లీలో మంతనాలు

బీసీ సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కినట్లయితే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. రెడ్డి సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉండటంతో బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే రామ్మోహన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి ఢిల్లీ వెళ్లి అధిష్ఠానాన్ని కలిసి తమకు మంత్రి పదవి

మిగతా 3లో..

### మోటార్లకు మీటర్లు పెడితే...

# ఎన్నికల్లో పోటీ చేయం



- బీఆర్ఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- ఉచిత విద్యుత్ కొనసాగిస్తే ఎన్నికల నుంచి తప్పుకుంటుందా

**టీ మీడియా,మే30,హైదరాబాద్ బ్యూరో: :** బీఆర్ఎస్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని, ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నామని అన్నారు. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందని, దేశంలోనే మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

### హరీశ్‌రావు వైఎస్ఆర్ దగ్గరికి ఎందుకు వెళ్లారు?

తాము ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నామన్న రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి హరీశ్‌రావు తాము తీరుస్తున్న అప్పుల గురించి ఎందుకు చెప్పడం లేదన్నారు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పామని అన్నారు.

ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదని తెలిపారు. కేసీఆర్ మీద ఒట్టేసి తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలని కోరారు. గతంలోనూ హరీశ్‌రావు వైఎస్ఆర్ దగ్గరికి వెళ్లారని రేవంత్ ఆరోపించారు. హరీశ్‌రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తనకు తెలుసునని కానీ తాను చెప్పనని స్పష్టం చేశారు. పార్టీ మీటింగ్ వదిలేసి హరీశ్‌రావు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తాయనటంలో అనుమానమే లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

### వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం

ప్రాథమిక ఆధారాలతో 2 కేసులు సీబీఐకి ఇచ్చామని, సీబీఐ దర్యాప్తు ఇంకా ఎందుకు జరగట్లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, తనది విజయవంతమైన కాంబినేషన్ అన్న రేవంత్?రెడ్డి.. తమ ఇద్దరి నేతృత్వంలో అన్ని ఎన్నికలు గెలిచామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహేశ్‌గౌడ్‌కు మంచి పదవి రావొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

32

### శాతం ధాన్యం మాత్రమే కేంద్రం కొంటోంది

జవాబుపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ అని సీఎం ఆరోపించారు. తెలంగాణలో 32 శాతం ధాన్యం మాత్రమే కేంద్రం కొంటోందని రేవంత్?రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవివాదాలను పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్తున్నారని, ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఆ రాష్ట్ర సీఎం ఎందుకు అపాయింట్?మెంట్?

మిగతా 3లో..

## గ్యాస్ బుక్ చేస్తే 3 వారాలు ఆగాల్సిందే

- సిలిండర్ల డెలివరీలో ఏజెన్సీల మాయ
- హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు డొమెస్టిక్ సిలిండర్‌లు



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నగరంలో వంట గ్యాస్ వినియోగదారులకు తిప్పలు ఇంకా తప్పడం లేదు. వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ ఏజెన్సీల తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎల్‌పీజీ సిలిండర్ బుక్ చేసిన తర్వాత రెండు, మూడు వారాలైనా సరఫరా చేయడం లేదు. ఏజెన్సీల వద్దకు పలుమార్లు తిరిగితే తప్ప సిలిండర్ రాని పరిస్థితి ఉంది.

గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత ఎలాంటి సమాచారం ఉండటం లేదు. రెండు వారాల తర్వాత అదీ నేరుగా వెళ్లి ఏజెన్సీ ప్రతినిధులతో మాట్లాడితేనే సిలిండర్? వస్తోంది. వాణిజ్య గ్యాస్? సిలిండర్ల కొరతను అవకాశంగా తీసుకుని డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఇబ్బందులకు పలువురు డీలర్లు తెరతీశారు. బుక్? చేసుకున్న వారికి సీరియల్ నెంబరు ఆధారంగా డెలివరీ చేయాల్సి ఉన్నా కానీ ఆ నిబంధనను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గృహావసర సిలిండర్లను హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హాస్టళ్లకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 33 లక్షల ఎల్?పీజీ కనెక్షన్లు ఉన్నాయి. సగటున నిత్యం 70 వేల బుకింగ్?లు అయ్యేవి. కానీ పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన అనంతరం బుకింగ్?లు పెరిగాయి. ఈ నేపథ్యంలో 25 రోజుల గడువు ముగిసిన వెంటనే బుక్? చేస్తుండటంతో రోజూ లక్షకు పైగా దాటుతున్నాయి. ఇటీవల జరిగిన ఘటన : భరత్?నగర్?కు చెందిన ఎల్?పీజీ వినియోగదారుడు గత నెల 27న సిలిండర్? కోసం బుక్? చేశారు. 3 వారాలైనా రాకపోవడంతో పలుమార్లు ఫోన్?లో ఏజెన్సీని సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫోన్లు పని చేయలేదు. చివరకు ఏజెన్సీ వద్దకు వెళ్లి సిలిండర్? రాలేదని ఫిర్యాదు చేస్తే రెండు, మూడు రోజుల్లో వస్తుందని చెప్పి ఈ నెల 23న పంపించారు.

### పనిచేయని గ్యాస్ ఏజెన్సీల నెంబర్లు?

అత్యధిక గ్యాస్? ఏజెన్సీల్లో గతంలో ఉన్న ఫోన్? నెంబర్లు ఇప్పుడు పని చేయడం లేదు. ఫోన్? చేస్తే ఎంగేజ్? రావడం, లేదంటే తీయకపోవడం, అదీ కాదంటే ఫోన్? పని చేయకపోవడం సాధారణంగా మారింది. పలు గ్యాస్? ఏజెన్సీలు కొత్త ఫోన్? నెంబర్లను ఉపయోగిస్తున్నాయి. మరోవైపు దీనిని ఆసరాగా చేసుకొని గ్యాస్? కనెక్షన్? కేవైసీ అప్?డేట్?, ఎమర్జెన్సీ గ్యాస్? బుకింగ్? పేరుతో సైబర్? కేటుగాళ్లు సరికొత్త మోసాలకు పాల్పడుతున్నారు. అమాయకుల అకౌంట్స్?ను ఖాళీ చేస్తున్నారు. ఈ మేరకు ఇటువంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

## "విశ్వగురువు అని ప్రగల్భాలు

- ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేరు"
- మోదీపై రాహుల్ విమర్శలు



**టి మీడియా, మే 30, ఢిల్లీ బ్యూరో :** దేశ విద్యావ్యవస్థను ప్రధాని నరేంద్ర మోదీ పూర్తిగా నాశనం చేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ శనివారం తీవ్ర విమర్శలు చేశారు. ఒకవైపు దేశాన్ని విశ్వగురువుగా చెప్పుకుంటున్న మోదీ సర్కార్?, కనీసం ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోతోందని ఆయన ఆరోపించారు. అండర్? గ్రాడ్యుయేట్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం శనివారం భారతదేశ వ్యాప్తంగా 'సీయూఈటీ-యూజీ 2026 పరీక్ష' నిర్వహించారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో కొన్ని కేంద్రాల్లో పరీక్ష ఆలస్యమైందని నేషనల్? టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్?టీఏ) ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశించి ఎక్స్ వేదికగా ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇంతకు ముందు కూడా రాహుల్ గాంధీ, ప్రధాని మోదీని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?లపై తీవ్ర విమర్శలు చేశారు. సీబీఎస్?ఈ వివాదంపై పీఎం మోదీ మౌనం వహించడం, విద్యాశాఖమంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, ఆయనకు కేవలం తన ప్రభుత్వ మనుగడపైనే శ్రద్ధ ఉందని, లక్షలాది మంది విద్యార్థులు భవిష్యత్తుపై లేదని రాహుల్ విమర్శించారు. అంతేకాదు నీట్? పేపర్? లీక్?పై ఆందోళన చేపట్టిన విద్యార్థులతో, తాను జరిపిన సంభాషణకు సంబంధించిన ఒక వీడియోను కూడా రాహుల్? ఎక్స్?లో పోస్టు చేశారు.

### దేశానికి ఒక చదువుకున్న ప్రధానమంత్రి కావాలి

మరోవైపు నీట్? పేపర్ లీక్ కావడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్?) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ శనివారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. దేశ విద్యావ్యవస్థ మాఫియా గుప్పిట్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. నీట్ పరీక్ష పత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ఇండియన్ ఎయిర్? ఫోర్స్? సహాయం తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. నీట్? పేపర్ లీక్?కు కారణాలు తెలుసుకునే ఉద్దేశం కేంద్రానికి లేదని, దానికి బదులుగా ఇలాంటి వింతైన పనులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. ఎక్స్ వేదికగా హిందీలో ఓ పోస్టు పెట్టిన కేజ్రీవాల్, మోదీ సర్కార్?పై సెటైర్లు వేశారు.

అయితే దీనిని సరిదిద్దడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి ఏదో ఒకటి చేయాలని కేజ్రీవాల్? పిలుపునిచ్చారు. ఒక్కరుగా ఎవరూ ఏమీ చేయలేరని, అందరూ కలిస్తే ఏదైనా సాధ్యమేనని ఆయన అన్నారు. అదే సమయంలో దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉందని, మోదీపై తనదైన స్టైల్?లో సెటైర్ వేశారు.కాగా, ఇంతకు ముందు నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించేందుకు కమిటీ ఉన్నా నీట్ పేపర్ ఎలా లీకైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నీట్‌కు సన్నద్ధం కావటానికి యువత కష్టపడుతుందని, వారిని ఇలా నిరాశకు గురిచేయటం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఎన్?టీఏను రద్దు, పరీక్ష నిర్వహణలో మార్పులు చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేస్తూ సుప్రీం కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

### తెలంగాణలో

## తీవ్రమైన వడగాల్పులు

- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



**టి మీడియా, మే 30, హైదరాబాద్ బ్యూరో:** సూర్యుడు భగభగమంటున్నాడు. ఈ ఎండలకు తెలంగాణ ప్రజలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. మరోవైపు తీవ్రమైన వడగాల్పులతో సతమతమవుతున్నారు.

### రెడ్ అలర్ట్ జారీ

తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఇవాళ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, జిల్లాలతో పాటు సిద్దిపేట, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం : క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో నేడు ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

# గోదావరిలో ఇసుక మాఫియా

- యంత్రాలతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు
- నెలకు రూ.3కోట్లపైనే వ్యాపారం?



**టి మీడియా, మే 30, ధర్మపురి :** గోదావరిలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్నది. ధర్మపురి మండలం చివరి గ్రామం ఆరెపల్లి కేంద్రంగా బరితెగిస్తున్నది. పగలూ రాత్రి అనే తేడా లేకుండా, డోజర్లను పెట్టి ఇష్టారాజ్యంగా తోడుతున్నది. నీటి పాయలను కూడా మలుపుతూ.. 20 మీటర్ల మేర లోతులో తవ్వుతున్నది. ఆపై నిత్యం వందలాది ట్రాక్టర్లలో తీసుకెళ్లి గ్రామంలో డంప్ చేస్తూ.. టిప్పర్లలో బయటికి తరలిస్తూ నెలకు రూ.3కోట్లకు పైనే దందా చేస్తున్నది. సహజ వనరులను దోపిడీ చేస్తూ.. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నా యంత్రాంగం చోద్యం చూడడంపై జలవనరుల శాఖ నిపుణులు, ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఇప్పటికైనా మేలుకొని సహజవనరులను కాపాడాలనే డిమాండ్ వినిపిస్తున్నది.

గోదావరి తీరం ఆనుకొని ఉన్న ధర్మపురి మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతున్నది. నది ఒడ్డున ఉన్న ఆరెపల్లి గ్రామం అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. ఈ గ్రామ ఒడ్డు నుంచి అవతలి ఒడ్డు దాకా దాదాపు రెండుకిలోమీటర్లకు పైనే నది వెడల్పు ఉంటుంది. ఇదే అక్రమార్కులకు వరంలా మారింది. మండలంలో ఈ గ్రామం చివరగా ఉండడంతో ఎంతతోడుకుంటే అంతఅన్నట్టు హద్దు లేకుండా పోయింది. ప్రస్తుతం వేసవి కావడంతో ప్రవాహం తగ్గడం, నది ఒకటి, రెండు పాయలుగా మాత్రమే ప్రవహిస్తుండడంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ట్రాక్టర్లు, డోజర్లను అవలీలగా నదిలోకి దించి, పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను ఎడాపెడా తోడేస్తున్నారు. అవసరమైతే పాయలుగా ప్రవహించే నదీ ప్రవాహ దిశను మార్చి తవ్వుతున్నారు. నిత్యం పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లలో తరలిస్తున్నారు. ఎవరైనా అడిగితే ఎంతటి దౌర్జన్యానికి కూడా వెనుకాడని పరిస్థితి ఉంది. మాఫియాపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తున్నది. అధిక లోడ్‌తో వెళ్తున్న వాహనాల వల్ల ఆరెపల్లి గ్రామమే కాకుండా దొంతాపూర్, తీగలధర్మారం, తదితర గ్రామ రహదారులు దెబ్బతింటుండగా, దుమ్ము కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. టిప్పర్ల హడావిడితో రాత్రుళు నిద్రలు పట్టడం లేదని వాపోతున్నారు.

### నెలకు రూ.3కోట్ల పైనే వ్యాపారం?

ఆరెపల్లిలో సాగుతున్న ఇసుక అక్రమ రవాణా చిన్నస్థాయి దందా కాదు. నెలకు కోట్ల రూపాయల దందా సాగుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డోజర్లను నదిలో నుంచి ఇసుకను తోడి ట్రాక్టర్లలో నింపి, డంపులుగా పోగు చేసి అక్కడి నుంచి టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు తరలించే వ్యవహారం రోజుకు వందల ట్రిప్పులతో సాగుతున్నదని స్థానికులు చెబుతున్నారు. గ్రామంలో ఇంటికో ట్రాక్టర్ అన్నట్టు ఉండడం చూస్తే అక్రమ రవాణా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థమైపోతుంది. గ్రామంలో తక్కువలో తక్కువ 150 ట్రాక్టర్లు ఉన్నాయి. ఒక్కో ట్రాక్టర్ కనీసం 5ట్రిప్పుల ఇసుకను గోదావరి నుంచి ఒడ్డుకు చేరుస్తుంటుంది. ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పు ధర రూ.1500 వరకు చార్జ్ చేస్తారు. అంటే ఒక్కో ట్రాక్టర్ రోజుకు కనీసం 5 ట్రిప్పుల ఇసుకను తోడినా సంపాదన రూ.7500 అవుతుంది. ప్రస్తుతం రోజుకు 150 ట్రాక్టర్లు నడుస్తుండగా, రూ.11లక్షల 25వేల విలువైన ఇసుక తరలిపోతున్నది. అంటే నెలకు రూ.3కోట్లకు పైనే దందా సాగుతున్నట్టు తెలుస్తున్నది.

శాఖలు ఎన్నో.. చర్యలు శూన్యం?

గోదావరి నదిలో కనిపించే ఇసుక ఒక్కరోజులో ఏర్పడేది కాదు. ఇది వేల సంవత్సరాల ప్రకృతి ఫలం. అవసరానికి మించి తవ్వితే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు నదీ ప్రవాహ దిశమారుతుంది. వరదల ప్రమాదం పెరుగుతుంది. వంతెనల పునాదులు బలహీనపడే ప్రమాదముంటుంది. నదీ జీవవ్యవస్థ కూడా దెబ్బతింటుందని జలవనరుల శాఖ నిపుణులు, భూగర్భ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇసుక అక్రమరవాణా అనేది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాదు. అది ప్రకృతి సంపదపై జరుగుతున్న దోపిడీ. దానిని అడ్డుకోవడంలో గనులు, భూగర్భశాఖ పాత్ర అత్యంత కీలకం. ఈ శాఖతో పాటు పోలీస్ శాఖ, రెవెన్యూ, రవాణా శాఖ, నదుల భద్రతకోసం ఇరిగేషన్ శాఖ, మొత్తం వ్యవహారాన్ని సమన్వయం చేయడానికి జిల్లా యంత్రాంగం ఉంది. ఇన్ని శాఖలు, ఇంతటి వ్యవస్థ ఉన్నా అక్రమ రవాణా మాత్రం ఆగకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిజంగా చిత్తశుద్ధితో ముందుకు వస్తే అక్రమ రవాణాకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు.

### అత్యంత ప్రమాదకరంగా తవ్వకాలు

ఇసుక రవాణాకు అధికారులు అనుమతి ఇచ్చినా.. నిబంధనల ప్రకారం కేవలం రెండు క్యూబిక్‌మీటర్లలోతు వరకే తోడాల్సి ఉంటుంది. కానీ, ఆరెపల్లిలో అడ్డూఅదుపు లేకుండా దాదాపు 20 మీటర్ల లోతువరకు తోడేస్తున్నారు. ఇది సాధారణ తవ్వకం కాదని, అత్యంత ప్రమాదకరమని, నది సహజ నిర్మాణాన్నే దెబ్బతీసే చర్యగా అధికారులు చెబుతున్నారు. దీని వల్ల భగర్భ జలాలు పడిపోవడంతో పాటు వరదల సమయంలో నీటివేగం పెరిగి సమీప గ్రామాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

### ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నాం

ఇసుక అక్రమ రవాణాపై ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నాం. కొద్ది రోజుల క్రితమే పోలీస్‌శాఖతో సంయుక్తంగా దాడులు చేసి దాదాపు 3వేల డంపులు స్వాధీనం చేసుకున్నాం. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటాం. ఇసుక అక్రమ రవాణా పై నిరంతరం నిఘా ఉంటుంది.

## పంట అవశేషాలు కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని

- ఎస్పీ కి వినతి కమిటీ చైర్మన్



**టీ మీడియా, మే30, కురవి:** పంట అవశేషాలను కాల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి వినతిపత్రం అందించారు. మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శబరీష్ మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కల్సి పూల మొక్క అందించి,వ్యవసాయ శాఖ అవగాహన కల్పించినప్పటికీ కొంత మంది రైతులు తమ పంట అవశేషాలను కాల్చడం వలన భూమి భూసారం దెబ్బతిని దిగుమతి రాకపోగా, మంటలతో పక్కనే ఉన్న జామాయిల్,ఆయిల్ ఫామ్ మొక్కలు మోటార్లు, పైపులు కాలిపోవడం,భారీ ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవిస్తున్నాయని దీనిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలని వారిని కోరగా, స్పందించిన ఎస్పీఇప్పటికే తమ చర్యలు ప్రారంభమయ్యాయని, ఉదృతంగా చర్యలు తీసుకునే విధంగా తమ శాఖను మరింత అప్రమత్తం చేస్తామని అన్నారు.

## యువత పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలి

- జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డా. రామచంద్ర రావు




**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :** మే 31తేదీన ప్రపంచ పొగాకు నిషేధ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డా. రామచంద్ర రావు , జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ జడ్జి శ్రీమతి కళార్చన వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హరిబాబు పాల్గొని పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు తదితర దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించారు.అలాగే తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పొగాకు నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించి అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.మానసిక ఒత్తిడి, ఆందోళన లేదా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు టెలి-మనస్ టోల్ ఫ్రీ నంబర్ 14416కు కాల్ చేసి నిపుణుల సలహాలు పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో డా. రియా శ్రీ , శ్రీనివాస్ కొండ , శ్రీ మధు మోహన్ గౌడ్, ఎన్సీడి బృంద సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్టీయూ తెలంగాణ స్టేట్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవం



**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :** స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ వనపర్తి జిల్లా నూతన అధ్యక్షుడిగా కె. నరసింహనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎం. పర్వత్ రెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్ రావు, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.గడిచిన 20 సంవత్సరాలుగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నరసింహనాయుడు.. ప్రస్తుతం పెబ్బేరు మండలం శాఖపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి, మెజారిటీ సభ్యుల పూర్తి మద్దతుతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు.కె. నరసింహనాయుడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు.

## భార్యను చంపి ఆత్మహత్య చేసుకున్న భర్త



**టి మీడియా, మే 30,కొండపూర్ :** అత్తింటివారు బైక్ కొనివ్వడం లేదనే కోపంలో ఓ వ్యక్తి తన భార్యను ఆవేశంలో చంపేశాడు. అనంతరం పోలీసులు పట్టుకుంటారేమో అని భయంతో అతను కూడా ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సంగారెడ్డి జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.సంగారెడ్డి జిల్లా కొండపూర్ మండలం మారేపల్లికి చెందిన దాసరి అంజయ్య (25)కి 11 నెలల కిందట నారాయణఖేడ్ మండలం సంజీవ్‌రావుపేటకు చెందిన యాదమ్మ(20)తో వివాహం జరిగింది. పెళ్లి తర్వాత మారేపల్లి శివారులో ఓ మామిడి తోటను కౌలుకు తీసుకున్నాడు. అక్కడే నివాసం ఉంటూ మామిడి పండ్లను విక్రయిస్తున్నారు. అయితే మద్యానికి బానిసైన అంజయ్య.. అత్తింటి వారు బైక్ కొనివ్వాలని తరచూ భార్యతో గొడవపడేవాడు.ఈ క్రమంలో శుక్రవారం ఉదయం అంజయ్య తల్లి మామిడి పండ్లు విక్రయించేందుకు సదాశివపేటకు వెళ్లగా.. ఇంట్లో భార్యాభర్తలు ఇద్దరే ఉన్నారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య మరోసారి గొడవ జరిగింది. దీంతో ఆగ్రహానికి గురైన అంజయ్య.. ఆవేశంలో యాదమ్మను గదిలో చున్నీతో ఉరివేసి హత్య చేశాడు. ఆ తర్వాత పోలీసులు పట్టుకుని, జైల్లో వేస్తారని భయాందోళన చెంది.. ఘటనాస్థలికి కొద్దిదూరంలో మామిడిచెట్టుకు ఉరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. యాదమ్మ తండ్రి సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్



**టి మీడియా, మే 30, ఢిల్లీ బ్యూరో :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్?ఐఆర్?)పై విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న వేళ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాల్లో ఒకటని అభిప్రాయపడ్డారు. రేయింబవళ్లు ప్రతికూల ఒత్తిళ్లు ఎదురవుతున్నప్పటికీ పూర్తి పారదర్శకతతో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నందుకు ఎన్నికల అధికారులను ప్రశంసించారు. ఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

## సిబిఎస్ఇ రీ ఇవాల్యుయేషన్ పోర్టల్ పై సైబర్ దాడి




**టి మీడియా, మే 30,న్యూఢిల్లీ :** సిబిఎస్ఇ రీ-ఇవాల్యుయేషన్ పోర్టల్ పై సైబర్ దాడి జరిగినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సుమారు 50మంది విద్యార్థులు అక్రమంగా లాగిన్ అయినట్లు వెల్లడించారు. ఈ పోర్టల్ పై అనధికారిక దాడులు జరిగాయని, చెల్లింపుల గేట్ వే హెచ్ డి ఎఫ్ సికి అనుసంధానించబడి ఉందని, సుమారు 50మంది విద్యార్థులు యాక్సిస్ అయ్యారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి పేమెంట్ గేట్‌వే అనుసంధానంలో జరిగిన లోపాల ఆధారంగా ఈ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. దీని ప్రభావంతో పోర్టల్‌లో ఫీజుల తీవ్రంగా ప్రభావితమయ్యాయని అన్నారు. సాధారణంగా ఉండాల్సిన రీ-ఇవాల్యుయేషన్ ఫీజులు ఒక్కసారిగా మారిపోయాయని, కొందరికి కేవలం ఒక రూపాయి ఫీజుగా చెల్లించాలని కనిపిస్తే, మరికొందరికి ఏకంగా 68,000 రూపాయలు చెల్లించాలని చూపినట్లు వెల్లడించారు. ఈ సమస్య కారణంగా 12వ తరగతి జవాబు పత్రాల ధృవీకరణ కోసం దరఖాస్తు చేసుకునే వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానం, రీ-ఇవాల్యుయేషన్ మౌలిక సదుపాయాలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. సమస్యను పరిష్కరించేందుకు ఐఐటీ మద్రాస్, ఐఐటీ కాన్పూర్ నిపుణుల సహాయాన్ని తీసుకున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్), నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా ప్రత్యామ్నాయ పేమెంట్ గేట్‌వేలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## కాసర్ల పద్మకు మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి




**టి మీడియా, మే 30, రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ కాసర్ల పద్మకు మున్సిపల్ కౌన్సిల్ కన్నీటి నివాళి అర్పించింది. ఈ మేరకు శనివారం సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది.గుండెపోటుతో బీఆర్ఎస్ కౌన్సిలర్ కాసర్ల పద్మ శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మున్సిల్ కౌన్సిల్ సమావేశంలో మొదటగా కౌన్సిలర్ కాసర్ల పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మృతి కౌన్సిల్‌కు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ పద్మ సంతాపకంగా సమావేశాన్ని నిర్వహించి అనంతరం సమావేశాన్ని జూన్ 3వ తేదీకి వాయిదా వేశారు.

## యువజన కాంగ్రెస్ రివ్యూ




**టీ మీడియా ,మే 30 ,దేవరకద్ర:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ శివాంత్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవరకద్ర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, యూత్ కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేసి, పలువురికి యువజన కాంగ్రెస్ నియామకాలకు సంబంధించి నియామక పత్రాలు అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి . ఇంకా రాబోయే ఎన్నికలకు ముందుగానే యువజన కాంగ్రెస్ నాయకులు ఊరుల తిరిగి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అందుకే కావాల్సిన కార్యక్రమాలను చేసి ప్రజలకు చేరువ కావాలని పిలుపునిచ్చారు.

## నేడు శివాలయం పనులకి మంత్రి శంకుస్థాపన



**టీ మీడియా ,మే 30, కూసుమంచి:** పురాతన కూసుమంచి శివాలయం ( శ్రీ గణపేశ్వర ఆలయం ) అభివృద్ధి పనులకి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేయనున్నారు. 3.5 కోట్ల నిధులతో శివాలయం ప్రాంగణంలో పలు అభివృద్ధి పనులు చేయనున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో జరుగనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## కౌన్సిల్ సాధారణ సమావేశం




**టీ మీడియా, మే 30, రామకృష్ణాపూర్ :** క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను రెవెన్యూ అధికారి కె. సతీష్ కౌన్సిల్ సభ్యులందరికి చదివి వినిపించగా కౌన్సిల్ సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.అలాగే చైర్మన్, కమిషనర్,కౌన్సిల్ సభ్యులచే నాలుగు స్వచ్ఛ ఆటోలను ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో కమిషనర్ ఏ.మారుతి ప్రసాద్, వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిల్ సభ్యులు ,డిఈ యం. సుమతీ, ఎంఏఈ ఆశ్రిత్, కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది.

## డంప్ యార్డును పరిశీలించిన కమిషనర్



**టీ మీడియా, మే30 ,ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని డంప్ యార్డ్, బయో మైనింగ్ పనులు, మున్సిపల్ నర్సరీ మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ధృవీకరణ కార్యక్రమాలను పరిశీలించారు.ముందుగా డంప్ యార్డ్‌ను సందర్శించిన కమిషనర్ గారు అక్కడ జరుగుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల వేరు చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. డంప్ యార్డ్‌లో బయో మైనింగ్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం మున్సిపల్ నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం, నిర్వహణ మరియు ప్రజలకు పంపిణీ కార్యక్రమాలను పరిశీలించారు. పట్టణంలో మరింత పచ్చదనాన్ని పెంపొందించేందుకు అధిక సంఖ్యలో మొక్కలను పెంచాలని, నర్సరీ నిర్వహణను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. తదుపరి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా పారదర్శకంగా ధృవీకరణ ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారుల నివాస స్థితి, అర్హత ప్రమాణాలను పరిశీలించి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ మరియు పేదలకు గృహ వసతి కల్పన ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలని తెలిపారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట

- ప్రవేశ సర్టిఫికెట్స్ పంపిణీ

**టీ మీడియా, మే 30, పెబ్బేరు:** పట్టణంలోని 8వ వార్డు లోని అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం జరిపారు ఆరు సంవత్సములు నిండిన పిల్లలకు విద్యా రంగ ప్రవేశ పత్రాలు అందజేశారు సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ లు అంగన్వాడి టీచర్ లు ఆయాలు పిల్లల తల్లి తండ్రులు పాల్గోన్నారు.



## విజయవంతంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు

**టీ మీడియా, మే 30, వనపర్తి బ్యూరో :** శ్రీరంగాపూరం మండలం నాగరాల గ్రామానికి చెందిన గుంటి చంద్రయ్య జ్ఞాపకార్థం బీఅర్ఎస్ చెందిన గుంటి శివకుమార్ 1,2,3వ సెంటర్ లలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినారు.ఈ వైద్య పరీక్షలు వనపర్తి శ్రీ సాయి కంటి వైద్య హాస్పిటల్ వారు ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జి నిర్మల రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, పరిశురాముడు, కుమారి శేఖర్, చరణ్,సిర్ల వెంకటస్వామి, గొల్ల రాముడు, గొల్ల బాబు,ఉప్పరి శాంతయ్య, ఆస్కని చంద్రాయుడు,అంగడి కృష్ణయ్య, గంటి రంగస్వామి సిర్ల నాగేష్ వంగూరు రామిరెడ్డి, వంగూరు శేఖర్ రెడ్డి,మందాపురం చంద్రాయుడు, గ్రామస్తులు పాల్గొనారు.మూడు సెంటర్లలో కలిపి ఇట్టి కార్యక్రమంలో 340 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు.

## భవనంపై నుంచి దూకి రోగి ఆత్మహత్య




**టి మీడియా, మే 30,గుంటూరు:** లోని జీజీహెచ్ వద్ద విషాదం నెలకొంది. చికిత్స కోసం ఆస్పత్రికి వచ్చిన ఓ రోగి బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.పశ్చిమ గోదావరి జిల్లా ఉండి గ్రామానికి చెందిన చెన్నంశెట్టి శ్రీనివాస్ తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. అతని భార్య కొంతకాలం కిందట మరణించింది. తాజాగా అతను కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 23వ తేదీన అతను ఆస్పత్రిలో చేరాడు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకుంటానని వెళ్లిన శ్రీనివాస్ జీజీహెచ్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



**టీ మీడియా, మే 30, రామకృష్ణాపూర్** :క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని 18వ వార్డులో నివాసి ఉండే జనగామ భాస్కర్ (విన్ను) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు శనివారం 50కేజీల బియ్యం సహాయం అందజేశారు.అందరితో సన్నిహితంగా ఉండే భాస్కర్ ఇంత చిన్నవయసులో మరణించడం ఎంతో బాధని కలిగించిందని,వారి కుటుంబానికి ఎవరూ తీర్చలేనిలోటని తెలిపారు. బాధని దిగమింగుకొని వారు త్వరగా కోలుకోవాలని ధైర్యాన్నిస్తూ వారి పిల్లల చదువుల విషయాల్లో ఆదుకోవటానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీనిస్తూ మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు క్రిష్ణకాంత్, ఇబ్రహీం, ఎర్రల శంకర్, డాక్టర్ రాజన్న, బోనగిరి రవి పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ 2.ంకి రెడీ

- భారత ఆర్మీ చీఫ్



**టి మీడియా, మే 30, ఢిల్లీ బ్యూరో** : జాతీయ సంకల్పాన్ని కచ్చితత్వంతో, దృఢ నిశ్చయంతో ఎలా వ్యక్తపరచవచ్చో 'ఆపరేషన్ సిందూర్' ఒక ప్రమాణాన్ని నెలకొల్పిందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. రెచ్చగొట్టే చర్యలకు భారత్ ఇచ్చే ప్రతిస్పందనను ఆపరేషన్ సిందూర్ నిర్వచించిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలోని ఖడక్‌వాస్లాలోని ఎన్‌డీఏలో జరిగిన 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

### 'భూమి, గాలి, సముద్రంలోనూ భవిష్యత్తులో యుద్ధాలు'

భవిష్యత్ సంఘర్షణలు కేవలం సంప్రదాయ యుద్ధభూములకే పరిమితం కావని ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అభిప్రాయపడ్డారు. భూమి, గాలి, సముద్రం, అంతరిక్షం, సైబర్, విద్యుదయస్కాంత రంగాలలో కూడా యుద్ధాలు జరుగుతాయన్నారు. ఈ మార్పుల పట్ల భారత సైన్యానికి పూర్తి అవగాహన ఉందని స్పష్టం చేశారు. పరివర్తన దశాబ్దంలో భాగంగా తాము భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే శక్తిగా రూపాంతరం చెందుతున్నామని వెల్లడించారు. ఇందులో యువతరం పాత్ర కీలకమని అభిప్రాయపడ్డారు. ప్రతి జవాన్‌కు డ్రోన్ నడపడం తెలిసి ఉండాలని, అందుకు సంబంధించిన శిక్షణ అకాడమీలలో, ట్రైనింగ్ సెంటర్లలో ఇస్తారని తెలిపారు. తాను గతేడాది డిసెంబర్‌లో ఎన్‌డీఏకి వచ్చినప్పుడు ఆర్మీ శిక్షణా బృందానికి వ్యక్తిగతంగా 4-6 పెద్ద డ్రోన్‌లు, సిమ్యులేటర్‌లను అందించానని గుర్తు చేసుకున్నారు. ఎందుకంటే క్యాడెట్లు ఇక్కడి నుంచి యుద్ధభూమికి వెళ్లినప్పుడు అక్కడ చాలా డ్రోన్‌లు ఉంటాయని, ఈ నైపుణ్యం నేర్చుకోకపోతే వాటిని అర్థం చేసుకోవడం వారికి చాలా కష్టమవుతుందన్నారు.

### సైనిక రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుంది

అలాగే సైనిక రంగంలో ఏఐ ప్రాధాన్యతను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వివరించారు. "కృత్రిమ మేధ ఎందుకు అవసరమో పరిశీలిద్దాం. నియంత్రణకు మించిన వనరులు ఉన్నప్పుడు వాటన్నింటినీ ఒకేసారి నిర్వహించలేం. రెండోది పరిశీలించడం (అబ్జర్వ్), దిశానిర్దేశం చేయడం (ఓరియంట్), నిర్ణయించడం (డిసైడ్), చర్య తీసుకోవడం (యాక్ట్ ) అనే ఓఓడీఏ సైకిల్ ఉంది. ఒకటి కంటే ఎక్కువ సైకిల్స్ ఒకేసారి పనిచేస్తున్నప్పుడు మీరు ఎలా స్పందిస్తారు?. అందువల్ల యుద్ధ వేగం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడానికి మీ వనరులలోనే అదనపు మద్దతు అవసరం. ఈ ప్రత్యేక సందర్భంలో మనకు ఎస్‌ఎల్‌ఎంలు, ఎల్‌ఎల్‌ఎంలు ఉన్నాయి. ఈ రెండూ మనం వేగంగా నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడతాయి. వనరుల హేతుబద్ధీకరణ, వినియోగం వంటివి నేటి ప్రపంచంలో చాలా వేగంగా జరుగుతున్నాయి. యుద్ధంలో అనేక డ్రోన్లను వాడుతున్నారు. అందుకే డ్రోన్లను ఎదుర్కొనే పరికరాలు అవసరం. యుద్ధ భూమిలో ఉన్న వనరులు అపారమైనవి. అటువంటి వనరులను నిర్వహించడానికి మీకు ఒక రకమైన ఆటోమేషన్ అవసరం. అందుకే సైనిక రంగంలో కృత్రిమ మేధ చాలా కీలక పాత్ర పోషిస్తుంది." అని ద్వివేది అభిప్రాయపడ్డారు.నేషనల్ డిఫెన్స్ అకాడమీ 150వ కోర్సు పాసింగ్ అవుట్ పరేడ్‌కు సమీక్షా అధికారిగా ఈ రోజు ఇక్కడ ఉండటం నాకు గర్వంగా ఉంది. ప్రగాఢమైన వ్యక్తిగత భావోద్వేగాన్ని కలిగిస్తోంది. ఈ రోజు 18 మంది మహిళా క్యాడెట్లతో సహా 353 మంది క్యాడెట్లు ఈ గొప్ప సంస్థ నుంచి ఉత్తీర్ణులయ్యారు. ఇది అకాడమీకి, సాయుధ దళాలకు, దేశానికి అపురూపమైన క్షణం. మీరు ఆర్మీ యూనిఫాం ధరించడానికి సిద్ధమవుతుండగా, నేను నా యూనిఫాం తీసివేయడానికి సిద్ధమవుతున్నాను. నేను మీకు కచ్చితంగా చెప్పగలను. మీరు ఇక్కడ ప్రారంభించేది శాశ్వతంగా నిలిచిపోతుంది. ఎన్‌డీఏ కోర్సులో ఉత్తీర్ణులైన 12 మిత్ర విదేశాలకు చెందిన 24 మంది క్యాడెట్లకు అభినందనలు. మీరు విభిన్న నేలల నుంచి వచ్చారు. కానీ ఒకే నేల, ఒకే విలువలతో ఇక్కడి నుంచి వెళ్తున్నారు. " అని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.

## బెబ్బులి రీ ఎంట్రీ

- భయాందోళనలో ప్రజలు



**టి మీడియా, మే 30, అమరావతి బ్యూరో** : గడిచిన నాలుగు నెలలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాసులను పెద్దపులి హడలెత్తిస్తోంది. దీంతో స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అటవీశాఖ అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా బెబ్బులిని బంధించలేకపోతున్నారు. ప్రతిసారి వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ అధికారులకు చుక్కలు చూపిస్తోంది. అంతేకాక మరోవైపు మళ్లీ దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తోంది.ఇటీవల రాత్రి వేళల్లో పశువులపై దాడి చేస్తూ పోలవరం జిల్లాలో తిరుగుతూ కలకలం రేపుతోంది. ఇప్పటివరకు రాజమహేంద్రవరం అటవీ పరిధిలో సంచరించిన బెబ్బులి రూటు మార్చింది. తాజాగా మళ్లీ గంగవరం మండలంలోకి ప్రవేశించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. శుక్రవారం నాడు ఏలేరు రిజర్వాయర్ బ్యాక్ వాటర్, ఆర్డీపురం పరిసరాల్లో సంచరించింది. గతంలో పులిని బంధించినపుడు దాని మెడకు రేడియో కాలర్ పరికరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో బెబ్బులి ఎక్కడుందనే కచ్చిత వివరాలనుతెలుసుకుంటున్నారు.ఈ క్రమంలో సీసీఎఫ్ డాక్టర్ జ్యోతి, డీఎఫ్‌వో సునీల్ కుమార్, సబ్‌డీఎఫ్‌వోలు అనూష, వెంకట సుబ్బారెడ్డి, అనూష, రేంజర్ శ్రీనివాసరావు, పలువురు అటవీశాఖ సిబ్బందితో కలిసి ఏలేరు బ్యాక్‌వాటర్ పరిసరాల్లో పర్యటించారు. స్థానిక గ్రామాలైన ఆర్డీపురం, ఒడ్డిచెరువు, వేములోవ, పిడతమామిడి ప్రజలను అప్రమత్తం చేశారు. నాలుగు నెలల్లో 20 పశువులపై పెద్ద పులి దాడి చేసిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.రాత్రి, తెల్లవారుజాము సమయాల్లో ప్రజలు ఒంటరిగా అడవి వైపు వెళ్లవద్దని అధికారులు తెలిపారు. పశువులను బయటకు వదలొద్దని విజ్ఞప్తి చేశారు. బెబ్బులి దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం అందిస్తామని ప్రకటించారు. పులి కనిపించినా, విసర్జన అవశేషాలు, పులి పాదముద్రలు, పశువులపై దాడులు, అసాధారణ వన్యప్రాణి కదలికలు గమనించినా వెంటనే సమీప అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని చెప్పారు. నిర్ధారణలేని సమాచారాన్ని, వదంతులను ప్రచారం చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### సురక్షితంగా బంధించేందుకు చర్యలు

పాపికొండలు ప్రాంతంలో పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీశాఖ పటిష్టచర్యలు తీసుకుందని రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ డా.టి. జ్యోతి పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో వాతంగి, కొండలింగంపర్తి బీట్ ప్రాంతాల్లో పులి తొమ్మిది పశువులను చంపినట్టు సమాచారం అందిందని తెలిపారు. వెంటనే అటవీశాఖ అధికారులు పరిహారం అందజేశారని వివరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాన ముఖ్యఅటవీ సంరక్షణాధికారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పరు.క్షేత్రస్థాయిలో సమర్ధవంతమైన సమన్వయం, ప్రజల భద్రత, పులిని సురక్షితంగా బంధించేందుకు అవసరమైన ఆదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారని డా.టి. జ్యోతి వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో బెబ్బులిని పట్టుకునేందుకు ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని చెప్పారు. వీలైనంత త్వరలో దానిని బంధిస్తామని డా.టి. జ్యోతి వివరించారు.

### మూడు సంవత్సరాల మగపులి

సుమారు మూడు సంవత్సరాల మగపులి 2026 జనవరిలో తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించిందని అధికారులు తెలిపారు. ఈ బెబ్బులిని ఫిబ్రవరి ఆరో తేదీన తూర్పుగోదావరి జిల్లా కూర్మాపురంలో సురక్షితంగా బంధించి, విశాఖలోని యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు తరలించామని చెప్పారు. ఆవాస అనుకూలత, ఆహార లభ్యత, సంరక్షణ అవకాశాలపై శాస్త్రీయ అంచనాల ఆధారంగా కమిటీ ఏకగ్రీవంగా పులిని రంపచోడవరం డివిజన్ పరిధిలోని పాపికొండ జాతీయవనంలో విడుదల చేయాలని సిఫార్సు చేసిందని వివరించారు. ఈ మేరకు ఫిబ్రవరి నెల 14న దానికి నిరంతర పర్యవేక్షణ కోసం రేడియోకాలర్‌ను అమర్చి కొండమొదలు సమీపంలోని విడుదల చేశామన్నారు. అప్పటి నుంచి పోలవరం జిల్లా ప్రజలను హడలెత్తిస్తుందని వెల్లడించారు.



## వి ఓ ఏ ల భిక్షాటన నిరసన

**టీ మీడియా ,మే 30, కూసుమంచి**:తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న శాంతియుత నిరవధిక సమ్మె శనివారం. భిక్షాటన చేసి వి ఓ ఏ లు తమ నిరసన తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకులో ప్రభుత్వ ఉద్యోగుల వద్దకు వెళ్లి తమ సమస్యలను వివరించి బిక్షాటన చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు దీక్ష శిబిరం నుండి బయలుదేరి తొలుత ఎంపీడీవో జస్వంత్ కుమార్ ను కలిసి వి ఓ ఏ లు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా కూసుమంచి మండల ఐ కె పి, వి వో ఏ ( జాక్‌బి సెర్ప్ ) సంయుక్త కార్యాచరణ కమిటీ అధ్యక్షురాలు వడ్డే బోయిన జయమ్మ, ఉపాధ్యక్షురాలు దోమల రజిని, ప్రధాన కార్యదర్శి లోడిగ మంగతాయి, సహాయ కార్యదర్శి ఎస్కె నసీమా, కోశాధికారి గోపే ప్రమీల తమ దీర్ఘకాల అపరిష్కృత డిమాండ్స్ గురించి ఎంపీడీవో జస్వంత్ కుమార్ కు క్లుప్తంగా వివరించారు. అనంతరం కూసుమంచి లోని ఎస్ బి ఐ, టి జి బి, పాలేరు లో టీ జి బి, నాయకన్ గూడెం గ్రామాల్లోని ఎస్ బి ఐ మేనేజర్లు, సిబ్బంది తో పాటు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులని కలిసి తమ సమస్యలని వివరిస్తూ వి ఓ ఏ లు బిక్షాటన చేశారు. వెంటనే 58 జీవోను సవరించి తమ సమస్యలను పరిష్కరించాలని వి వో ఏ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిక్షాటన కార్యక్రమము లో వి ఓ ఏ లు కే నాగమణి, రమాదేవి ,అనురాధ ,కే వెంకటరమణ ,వి అరుణ, జి మణి ,ప్రసన్న లక్ష్మి, స్వరూప ,నాగమణి ,ఐ జయమ్మ, రమణ ,వినోద, తదితరులు పాల్గొన్నారు.?

## మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయం

ఇవ్వడం లేదో చెప్పాలన్నారు.

### ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధి లేనితనం

పోలవరం కోసం 7 మండలాలు ఇచ్చిన మోదీ.. తెలంగాణ కోసం తిరిగి ఇప్పించలేరా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేని తనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పువ్వాడ అజయ్ ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టలేదా.. కమ్మ సంఘానికి కేసీఆర్ 10 ఎకరాలు ఇవ్వలేదా.. అంటూ ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే తానేనని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రలో తెలంగాణ వాళ్ల విగ్రహాల గురించి ఏపీలో పార్టీ పెట్టిన కేసీఆర్?ను అడగాలని సూచించారు. కేటీఆర్.. తారకరామరావు పేరు ఎందుకు మార్చుకోవడం లేదని నిలదీశారు. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవట్లేదని రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదని సీఎం రేవంత్?రెడ్డి పేర్కొన్నారు.

## అడివి అజిలాపూర్ లిఫ్ట్ కు శంకుస్థాపన

- చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**టీ మీడియా, మే 30, దేవరకద్ర** :చరిత్రలో నిలిచిపోయేలా పాలమూరు జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిచేస్తామని అడివి అజిలాపూర్ సభలో ప్రకటించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

దేవరకద్ర మండలం అడవి అజిలాపూర్ వద్ద 32 కోట్ల 5 లక్షల నిధులతో అడవి అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ కు స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తో కలసి శంకుస్థాపన చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి , ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ శ్రీ. జిల్లెల చిన్నారెడ్డి, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ నెల్విడి, కురుమూర్తి రాయ, సరళ సాగర్ ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినందుకు అజిలాపూర్ లిఫ్ట్ మంజూరు చేసినందుకు గాను ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు . ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు శ్రీ. ఉత్తమ్ కుమార్ రెడ్డి అనంతరం మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల రంగంలో ఈ టర్మ్ లో చరిత్రలో నిలిచిపోయేలా అద్భుతమైన పనులు చేస్తామని అన్నారు. గత పాలకులకు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టులపై లేదని మండిపడ్డారు. పాలమూరు ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందని బిఆర్ఎస్ నేతలు అబద్దాలు చెప్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియపై రైతుల హర్షం వ్యక్తం చేసి, నిరంతరం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కోయిల్ సాగర్, అడివి అజిలపూర్ గ్రామాలకు చెందిన ప్రస్తుత ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జియంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

## ఐక్యత,పోరాటమే సీఐటీయూ లక్ష్యం!

### రాష్ట్ర కౌన్సిల్ నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్




**టీ మీడియా, మే 30,రైల్వే కోడూర్:** కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ,ప్రజాస్వామ్య విలువల రక్షణ, మతసామరస్య పరిరక్షణ, సామాజికన్యాయంసాధన అనేమహత్తర లక్ష్యాలతో1970మే30నఏర్పడినసెంటర్ ఆఫ్ ఇండియన్ట్రే డ్యూనియన్స్ (సీఐటీయూ) దేశ కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్, తెలిపారు. శనివారం రైల్వే కోడూర్, ఎండిఓ ఆఫీస్ వద్ద, సిఐటియు జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి, పి. జాన్ ప్రసాద్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, రెగ్యులర్ జిల్లా అధ్యక్షులు, కనుపర్తి కిరణ్, రమేషు, విద్యుత్తు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, రాజు,నరసింహ, వివో ఏ జిల్లా నాయకులు, నగిరిపాటి ఆనంద్, వీఆర్ఏ సంఘం, లక్ష్మీకాంత్, ఏపీఎండిసి, మైనింగ్ త్రివేణి సంఘం, కార్యదర్శి, ముత్యాల శ్రీనివాసులు, శివ, సిఐటియు నాయకులు లింగాల యా నాదయ్య, కర్రతోటి హరి నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు లతీఫ్, కార్తీక్, డివైఎఫ్ఐ నాయకులు, పి. రాజేష్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు వేగవంతం

### జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం

- జిల్లా కలెక్టర్ అంకిత్



**టీ మీడియా,మే30,అశ్వారావుపేట** :పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, భవనాల నమూనా మ్యాపులను పరిశీలించారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు, వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.అలాగే అశ్వారావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారుతహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు, ఫిర్యాదులను తెలుసుకున్నారు. ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు .అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో, 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో, 403 ఇండ్లలో స్లాబ్ పనులు పూర్తికాగా, 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 31 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై, 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తయిన మరియు చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా, గృహ నిర్మాణ, రెవెన్యూ సేవల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ మంత్రుల్లో టెన్షన్, టెన్షన్?

ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

### శాఖల్లో మార్పులు చేయాలని అధిష్ఠానం యోచన

త్వరలోనే మంత్రిమండలి ప్రక్షాళన జరిగే అవకాశం ఉందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొట్టిపారేస్తున్నప్పటికీ, మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మంత్రుల పనితీరుతో పాటు వారిపై వస్తున్న ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని కొందరి శాఖల్లో మార్పులు చేయాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్న ప్రసాద్ కుమార్ తనకు మంత్రి పదవి ఇచ్చి కేబినెట్‌లో చోటు కల్పించాలని కాంగ్రెస్ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో మంత్రిమండలిలో కీలకంగా ఉన్న కొందరు తమ పదవులు నిలబెట్టుకోవడానికి అధిష్ఠానం చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### పలు అంశాలపై ఆరా తీస్తున్న ప్రభుత్వం

కొంతమంది మంత్రులు తమ శాఖల్లో పూర్తి స్థాయి పట్టు సాధించకపోయినా, ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా కొనసాగుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఎవరెవరి పనితీరు ఎలా ఉంది? వారిపై వస్తున్న విమర్శల్లో వాస్తవం ఎంత? ఈ ప్రచారాన్ని ఎవరు నడిపిస్తున్నారు? అనే అంశాలపై ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాల సమతౌల్యం కోసం అవసరమైతే ఇద్దరు, ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికి, వారి స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశం కల్పించే పరిస్థితులు ఉన్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. మరికొందరికి శాఖల మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

పదవి ఉంటుందో? పోతుందో?

దీంతో తమ పదవి పోతుందేమోనని కొందరు మంత్రులు, శాఖలు మారుతాయేమోనని మరికొందరు మంత్రులు ఆందోళనకు లోనవుతున్నారు. ఇప్పటికే కొంతమంది మంత్రులు తమ పదవులు నిలబెట్టుకునేందుకు, శాఖలు మారకుండా ఉండేందుకు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. మంత్రిమండలి ప్రక్షాళన జరిగినట్లయితే విస్తరణ కూడా జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచే దిశగా పార్టీ రాష్ట్ర నాయకత్వం ముందుకు సాగుతుండగా, మరోవైపు మంత్రి మండలి ప్రక్షాళన తప్పదన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో కొనసాగుతోంది.



## అప్రమత్తంఐన ఫైర్ సిబంది

**టి మీడియా , మే 30,ఖమ్మం రూరల్**:పాలేరు నియోజకవర్గంలోనీ పంట కోతల అనంతరం ఎండిన గడ్డి మొక్కజొన్న కొయ్యలు పంట వ్యర్థాలను నిప్పుఅటించటం ఘటనలు రోజు రోజు కి పెరగటం తో ఒక చిన్నపాటి నిర్లక్ష్యం బారి అగ్గి ప్రమాదాలకు దారితీస్తున్న సంఘటనలు పాలేరు నియోజకవర్గంలోనీ జరిగి కొంతమంది రైతులు ఎకరాలకోది పామాయిల్ తోటలు,గడ్డి మోపులు,వ్యవసాయ పరికరాలు, అగ్ని కి దగ్ధమైన ఘటనలు చోటు చేసుకున్న పరిణామాలు తో టి మీడియా తో పాటు ఇతర న్యూస్ పేపర్ వరుస కథనాలతో అప్రమత్తం ఐన ఫైర్ సిబంది.



## వరి ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోండి

-జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**టీ మీడియా ,మే 30 ,ఆత్మకూర్**:వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో గల రైస్ మిల్లులను ఆత్మకూర్ తాసిల్దార్ జె కే మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించామని, వరి ధాన్యాన్ని లోడు వచ్చిన వెంటనే దించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాక్ట్ చేసిన ధాన్యాన్ని రైతులు జాగ్రత్తగా బస్తాలలో నిలువ చేయాలని కవాట్లు తార్ ఫాలింగ్ లు కప్పి జాగ్రత్తలు పాటించాలని ఆకస్మిక వర్షాల నుండి రైతులు వరి ధాన్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచన చేశారు.



## త్రాగునీటి సమస్య తీర్చిన వార్డు కౌన్సిలర్

**టీ మీడియా, మే 30,పెబ్బేరు:** పట్టణంలోని ఆరవ వార్డు లో బోరు మోటర్ ప్రారంబించిన వార్డు కౌన్సిలర్ తాటి కొండ కృష్ణ ఆరవ వార్డులో తాగు నీటికి ఇబ్బందిగా ఉందని వార్డు కౌన్సిలర్ ను సంప్రదించగా స్పందించిన కౌన్సిలర్ తాగునీటి సమస్యను తీర్చారు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాటి కొండ కృష్ణ టి ఆంజనేయులు పత్తి చింతలయ్య పెళ్లూరి సాయన్న తుర్పాటి ఉషేన్ మన్నెం వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కారేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**టీ మీడియా,మే30,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లిలో సుమన్ ఐ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ) తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కారేపల్లి హైస్కూల్‌లో ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.అవసరమైన వారికి తక్కువ ధరలకు కళ్లజోళ్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ బాలిన వెంకటరెడ్డి పాల్గొన్నారు.

